:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (15.02.2021)

**01.** పల్లవి : హరి నామము కడు ఆనందకరము ।
మరుగవొ మరుగవొ మరుగవొ మనసా ॥ ॥ హరి ॥

**02.** చరణం : నలినాక్షుని శ్రీ నామము ।
కలిదోష హరము కైవల్యము ।
ఫలసారము బహుబంధ మోచనము ।
తలచవొ తలచవొ తలచవొ మనసా ॥ ॥ హరి ॥

**03.** చరణం : నగధరు నామము నరక హరణము ।
జగదేక హితము సమ్మతము ।
సగుణ నిర్గుణము సాక్షాత్కారము ।
పొగడవొ పొగడవొ పొగడవొ మనసా ॥ ॥ హరి ॥

**04.** చరణం : కడగి శ్రీ వేంకటపతి నామము ।
బడిబడినే సంపత్కరము ।
అడియాలంబిల నతిసుఖమూలము ।
తడవవొ తడవవొ తడవవొ మనసా ॥ ॥ హరి ॥

\- - -